www.aksharadarbar.com

మంగళవారం 11, జూన్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :109 | పేజీలు : 04 | వెల : 05

కేసీఆర్‌కు బిగ్ షాక్

- ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోళ్లపై వివాదం
- బీఆర్ఎస్ అధినేతకు నోటీసు
- 30న విచారణకు రావాలని ఆదేశం

03

బడికి వేళాయె..

04

- తెలంగాణలో రేపటి నుంచి స్కూళ్లు రీఓపెన్
- ఈనెల 6 నుంచి కొనసాగుతున్న బడిబాట
- ముస్తాబైన పాఠశాలలు
- పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధమైన విద్యార్థులు

- రోజు రోజుకూ పెరిగిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా
- గోదావరి సాక్షిగా ప్రతినెల రాష్ట్రం దాటుతున్న లక్షల క్వింటాళ్లు
- జాతీయ రహదారి మీదుగా దర్జాగా సిరొంచకు తరలింపు
- రవాణాలో పైలట్ సిస్టం సహా పటిష్టమైన వ్యవస్థ
- అడ్డుకోవాల్సిన వివిధ శాఖల్లోని కొందరు అధికారుల హెల్ప్
- ఓపెన్ గా సాగుతున్న పీడీఎస్ రైస్ అక్రమ దందాపై 'అక్షర దర్బార్' వరుస కథనాలు

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. ఐదు నెలల క్రితం శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుడ్ బై చెప్పారు. మార్పును కోరుకుని కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఇది ప్రజా ప్రభుత్వమని, పేదల పక్షపాతిగా పనిచేస్తుందని ప్రకటించింది. ఆయా రంగంలో అల్లుకుపోయిన అవినీతి, అక్రమాలకు చరమగీతం పాడుతామని బాసచేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టి ఐదు నెలలు గడిచింది. అయినా కొన్ని రంగాల్లో అవినీతి, అక్రమాలు ఇంకా ఆగకపోగా రోజురోజుకీ పెరుగుతున్నట్లు కనపడుతుంది. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్ ఇందుకో మచ్చుతునక. తెల్ల రేషన్ కార్డుదారులకు చెందాల్సిన ఈ బియ్యంపై మాఫియాలు కొందరు బిజినెస్ చేయడంలో పోటీ పడుతున్నారు. ప్రతి నెల సర్కారు కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ తమ నెట్ వర్క్ ద్వారా సేకరించి ఎంచక్కా రాష్ట్రం దాటిస్తున్నారు. తెలంగాణ సరిహద్దులో పొరుగున ఉన్న మహారాష్ట్రలో గోదావరి ఒడ్డున గల సిరొంచలోని డంప్ లకు అక్రమంగా తరలిస్తున్నారు. వయా కాళేశ్వరం మీదుగా ఉమ్మడి వరంగల్ జిల్లా సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి లారీలు, వ్యాన్ల ద్వారా రోడ్డు మార్గాన సిరొంచకు చేర్చుతున్నారు. నెల నెలా లక్షలాది టన్నుల పీడీఎస్ రైస్ ను గోదావరి సాక్షిగా రాష్ట్రం దాటిస్తున్నారు. ఈ దందాపై కొన్ని సర్కారు శాఖలు, కొందరు అధికారుల తీరుపై 'అక్షర దర్బార్' వరుస కథనాలు.

–అక్షర దర్బార్, నిఘా విభాగం

02

మరిన్ని కథనాలు రేపటి సంచికలో..

వయా కాళేశ్వరం

విజృంభిస్తున్న పీడీఎస్ రైస్ మాఫియాలు

మోదీ ఏపీ పర్యటన ఖరారు..

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న ప్రధాని

02

కొండపల్లి భూనిర్వాసితులకు

భూ చట్టం ప్రకారం పరిహారం వచ్చేలా చూస్తా...

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- రోజు రోజుకీ పెరిగిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా
- గోదావరి సాక్షిగా ప్రతినెల రాష్ట్రం దాటుతున్న లక్షల క్వింటాళ్లు
- జాతీయ రహదారి మీదుగా దర్జాగా సిరొంచకు తరలింపు
- రవాణాలో పైలట్ సిస్టం సహా పటిష్టమైన వ్యవస్థ
- అడ్డుకోవాల్సిన వివిధ శాఖల్లోని కొందరు అధికారుల హెల్ప్
- ఓపెన్ గా సాగుతున్న పీడీఎస్ రైస్ అక్రమ దందాపై

'అక్షర దర్బార్' వరుస కథనాలు

వయా కాళేశ్వరం

విజృంభిస్తున్న పీడీఎస్ రైస్ మాఫియాలు

అక్షర దర్బార్, నిఘా విభాగం:

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. ఐదు నెలల క్రితం శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుడ్ బై చెప్పారు. మార్పును కోరుకుని కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఇది ప్రజా ప్రభుత్వమని, పేదల పక్షపాతిగా పనిచేస్తుందని ప్రకటించింది. ఆయా రంగంలో అల్లుకుపోయిన అవినీతి, అక్రమాలకు చరమగీతం పాడుతామని బాసచేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టి ఐదు నెలలు గడిచింది. అయినా కొన్ని రంగాల్లో అవినీతి, అక్రమాలు ఇంకా ఆగకపోగా రోజురోజుకీ పెరుగుతున్నట్లు కనపడుతుంది. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్ ఇందుకో మచ్చుతునక. తెల్ల రేషన్ కార్డుదారులకు చెందాల్సిన ఈ బియ్యంపై మాఫియాలు కొందరు బిజినెస్ చేయడంలో పోటీ పడుతున్నారు. ప్రతి నెల సర్కారు కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ తమ నెట్ వర్క్ ద్వారా సేకరించి ఎంచక్కా రాష్ట్రం దాటిస్తున్నారు. తెలంగాణ సరిహద్దులో పొరుగున ఉన్న మహారాష్ట్రలో గోదావరి ఒడ్డున గల సిరొంచలోని డంప్ లకు అక్రమంగా తరలిస్తున్నారు. వయా కాళేశ్వరం మీదుగా ఉమ్మడి వరంగల్ జిల్లా సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి లారీలు, వ్యాన్ల ద్వారా రోడ్డు మార్గాన సిరొంచకు చేర్చుతున్నారు. నెల నెలా లక్షలాది టన్నుల పీడీఎస్ రైస్ ను గోదావరి సాక్షిగా రాష్ట్రం దాటిస్తున్నారు. ఇందుకోసం పైలట్ సిస్టం సహా పటిష్టమైన వ్యవస్థను రూపొందించుకున్నారు. అడ్డుకోవలసిన వివిధ శాఖల అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం, ప్రోత్సాహం లభిస్తుండటం వల్ల పీడీఎస్ రైస్ మాఫియా తమ దారి రహదారి అనే రీతిలో విజృంభిస్తుంది. తెలంగాణకు చెందిన కొందరు వ్యాపారులు సిరొంచవద్ద పీడీఎస్ డంప్ లు నిర్వహిస్తుండటం, ఈ డంప్ లకు రాష్ట్రంలోని ఆయా ప్రాంతం నుంచి పలువురు ఓపెన్ గా జాతీయ రహదారుల మీదుగానే సిరొంచకు పీడీఎస్ రైస్ ను తరలిస్తుండటం, ఇందుకు అమలు చేస్తున్న వ్యవస్థ, ఈ దందాపై కొన్ని సర్కారు శాఖలు, కొందరు అధికారుల తీరుపై 'అక్షర దర్బార్' వరుస కథనాలు.

అధిక లాభాలతో....

బిజినెస్ లో వ్యాపారులు చాలా మంది తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే, అడ్డదారుల్లో సులువుగా సంపాదన కూడబెట్టుకునే వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం పీడీఎస్ రైస్ దందాలో వ్యాపారుల సంఖ్య క్రమేణా పెరిగిపోతుంది. ఎందుకంటే ఇపుడు కలప వ్యాపారం తగ్గింది. గుడుంబా తయారీకి చక్కెర, తెల్ల బెల్లంతో పాటు పొదరు వంటి వెన్నో వాడకంలోకి రావడంతో గుడుంబా బెల్లం వ్యాపారం కూడా తగ్గింది. దీంతో గతంలో కలప, బెల్లం వ్యాపారం చేసిన బిజినెస్ దారులు పలువురు ఇప్పుడు పీడీఎస్ రైస్ వ్యాపారంలోకి అడుగు పెడుతున్నారు. ఈ వ్యాపారంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి పోటీ పడుతున్నారు. వీరిలో గతంలో గుడుంబా బెల్లం వ్యాపారం చేసిన సమయంలో పీడీ యాక్ట్ నమోదైన కొందరు వ్యాపారులు కూడా ఉండటం విశేషం. క్షేత్రస్థాయిలో ఇప్పటికే ఈ దందాలో ఉన్న వ్యాపారులతో పాటు కొత్తగా దిగిన వ్యాపారులు కూడా పీడీఎస్ రైస్ సేకరణ కోసం వ్యవస్థను తయారు చేసుకుంటున్నారు. ప్రస్తుతం కిలో లెక్కన అమల్లో ఉన్న ధరను చెల్లిస్తూ పీడీఎస్ రైస్ ను సేకరించి ఒకచోటకు చేర్చుతున్నారు. వాటిని లారీ లేదా వ్యాన్ ద్వారా రాష్ట్రం దాటిస్తున్నారు. అవగాహన ప్రకారం ముందుకెళ్తూ అనుకున్నట్లుగానే తక్కువ పెట్టుబడితో సులువుగా ఎక్కువ ఆదాయాన్ని గడిస్తున్నారు.

ఎక్కడెక్కడ నుంచి..

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా మీదుగా ఏదో మారుమూల రహదారులపై నుంచి కాకుండా నేరుగా జాతీయ రహదారి మీదుగానే పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరుగుతుంది. మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి తదితర జిల్లాల నుంచి పీడీఎస్ రైసు ఉమ్మడి వరంగల్ లోని పరకాల, భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్, కాళేశ్వరం మీదుగా వద్ద గోదావరి నది అవతల ఉన్న సిరొంచలోని డంప్ లకు పీడీఎస్ రైస్ లారీలు, వ్యాన్లలో అక్రమంగా తరలిపోతుంది. ప్రతి నెలలో 7, 8 తేదీల్లో మొదలయ్యే పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా 25వ తారీకు వరకు నిరాటంకంగా కొనసాగుతున్నట్లు తెలిసింది. ప్రతిరోజు ఉమ్మడి వరంగల్ లోని 363సీ నేషనల్ హైవేపై నుంచి రేషన్ బియ్యం లారీలు, వ్యాన్లు పైలట్ వ్యవస్థ నడుమ కాళేశ్వరం వద్ద గోదావరి నదిపై గల వంతెన దాటుతున్నట్లు సమాచారం. మంచిర్యాలతో పాటు ఇతర జిల్లాల నుంచి వేరే మార్గాల్లో పీడీఎస్ రైస్ లారీలు, వ్యాన్ల ద్వారా సిరొంచలో మాఫియా డాన్ నిర్వహిస్తున్న డంప్ లకు చేరుతున్నట్లు తెలిసింది.

మోడీ ఏపీ పర్యటన ఖరారు..

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న ప్రధాని

అక్షర దర్బార్,అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారైంది. ఈనెల 12న కేసరపల్లి ఐటీ పార్కు ప్రాంగణంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరు కానున్నారని ప్రధాని కార్యాలయం ధృవీకరించింది. బుధవారం ఉదయం 8.20 గంటలకు మోదీ ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 10.40 నిమిషాలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10.55 గంటలకు ఐటి పార్కు ప్రాంగణానికి చేరుకుని ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.40 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుని 12.45 గంటలకు విమానంలో ఒడిషా రాజధాని భువనేశ్వర్ బయల్దేరి వెళ్తారు. మోదీ పర్యటన, చంద్రబాబు ప్రమాణ స్వీకారం నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు.

రాధక్క మరణం తీరనిలోటు

సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి అనుబంధ ప్రజాసంఘాలు

కామ్రేడ్ చంద్రాపుల్లారెడ్డి సతీమణి రాధక్క (ఫైల్)

అక్షర దర్బార్, మేడ్చల్/కాప్రా/జవహర్ నగర్, జూన్ 11 : విప్లవకారుల ఐక్యతకు ఊపిరినిచ్చిన రాధక్క మరణం పార్టీకి తీరనిలోటని, ఆమె ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి అనుబంధ ప్రజాసంఘాలు నాయకులు అన్నారు. గోదావరి ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్రాపుల్లారెడ్డి సతీమణి రాధక్క అలియాస్ నిర్మలక్క (80) మంగళవారం ఆమె నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఐఎఫ్‌టియూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, సీపీరెడ్డి రాధక్క మృతికి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా షేక్ షావలీ మాట్లాడుతూ గోదావరి లోయ ప్రతిఘటనోద్యమంలో చేసిన పోరాట పటిమ విలువైనదని, ప్రజా చైతన్యం కోసం రాజీలేని జీవతం గాడిపారని కొనియాడారు.

అ'పూర్వ' సమ్మేళనం

మేడ్చల్/ కాప్రా/జవహర్ నగర్, అక్షర దర్బార్ : కాప్రా జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అలనాటి మధురమైన రోజులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన హెచ్ఎం బాపు రెడ్డి, రమేష్ రెడ్డి, రామస్వామి, నర్సింహ రెడ్డి, జగన్మోహనా చారి, శివశరణప్ప, వినిత, యమున, భారతి, నీరజ, శారద, భారతిలక్ష్మి, కవిత, విజయలక్ష్మి, సుమిత్ర, శారదరాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు విందులో పాల్గొని, ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు.

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండలంలోని మొండ్రాయి, నార్లవాయి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన దామెరుప్పుల సారయ్య, చల్లా రామక్క, రొట్టె లచ్చమ్మ, బండారి చంద్రశేఖర కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

సమస్యల పరిష్కారానికి
సమన్వయంతో పనిచేయాలి

జిల్లా సర్వసభ్య సమావేశంలో
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్దిలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జెడ్పీ వైస్ చైర్మన్ కల్లెపు శోభ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా స్వయం సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. పెండింగులో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీల వివరాల నివేదిక అందించాలని సూచించారు. వానాకాలం మొదలైనందున వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 43 వేల ఎకరాల్లో పంట సాగు జరుగుతుందని, ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచుకోవాలని, విత్తనాలకు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. మూడు వేల పత్తి గింజల ప్యాకెట్లు జిల్లాకు కేటాయించామని అధికారులను కోరినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తున్న సివిల్ సప్లై డీఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ఎస్ ఈ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఇన్చార్జ్ ఎస్.ఈ గా పనిచేస్తున్నారని తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజా ప్రతినిధులు తెలుపగా జిల్లాలోని 11 మండలాలకు ఒక ఎస్ ఈని 5 మండలాలకు ఒక ఈఈని, 7 మండలాలకు ఒక ఈఈని నియమించాలని సభ సభ్యులు తీర్మానం చేశారు. ములుగు, భూపాలపల్లి, మంథని మూడు నియోజకవర్గాల పరిధిలోని 36 వేల ఎకరాలలో ఉన్నగ్యాప్ ఆయకట్ట పనులను చేపట్టడానికి 512 కోట్లతో అంచనాలు తయారు చేయడం జరిగిందని, దానితో పాటు డిబిఎం 38 చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు కావలసిన ప్రతిపాదనలు తయారు చేసి అందిస్తే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వానా కాలంలో ప్రబలే వ్యాధుల గురించి గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రేగొండ మండలం కొడవటంచ ఆర్చి నుండి బాగిర్తిపేట వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, జడ్పీటిసిలు, ఎంపీపీలు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొండంపల్లి భూనిర్వాసితులకు
పరిహారం వచ్చేలా చూస్తా

కేటీకే ఓపెన్‌కాస్ట్ గని -3 విస్తరణలో భూములు కోల్పోయిన గణపురం మండలం కొండంపల్లి గ్రామ భూ నిర్వాసితులకు భూ చట్టం ప్రకారం పరిహారాన్ని అందించేలా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడీవోసీ మీటింగ్ హాల్లో సింగరేణి ఓసీ-3 భూసేకరణలో భూములు కోల్పోయిన కొండంపల్లి గ్రామస్తులతో జరిగిన డీఎల్ ఎస్ సీలో కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. వ్యవసాయ భూములకు ధరలకు అనుగుణంగా కొండంపల్లి గ్రామ భూ నిర్వాసితులకు భూ చట్టం ప్రకారం పరిహారం అందేలా చూస్తానని తెలిపారు.

వయో పరిమితి పెంపుపై సీఎం ప్రకటన (ఫైల్)

సింగరేణి వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

- డిపెండెంట్ల గరిష్ఠ వయో పరిమితి 35 నుంచి 40 ఏళ్లకు పెంపు
- అమలైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ
- తక్షణమే లబ్ది పొందనున్న దాదాపు 300 మంది నిరుద్యోగులు
- 2018 మార్చి నుండి వర్తింపు
- సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితి 35 ఏళ్ల దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ఠ వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018 మార్చి 9 నుండి ఈ గరిష్ఠ వయోపరిమితి సడలింపు స్కీంను వర్తింపజేస్తున్నామని తెలియజేశారు. దీనివల్ల 2018 నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరనుందన్నారు. అలాగే రానున్న రోజుల్లోనూ మరింత మందికి లబ్ది చేకూరుతుందన్నారు. గరిష్ఠ వయో పరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో తప్పుడు మార్గాలను ఆశ్రయించడం జరుగుతోందని.. దాని వల్ల విజిలెన్స్ కేసులను ఎదుర్కోవడంతో పాటు వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ కోల్పోతున్నారని, వయో పరిమితి పెంపు వల్ల తప్పుడు మార్గాలను ఆశ్రయించబోరని పేర్కొన్నారు.

కార్మికులు, కార్మిక సంఘాల హర్షం

తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గరిష్ఠ వయోపరిమితి పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించినందుకు సింగరేణి కార్మికులు హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజా పాలనలో కూడా అనేకమంది ఈ విషయంపై దరఖాస్తు పెట్టుకున్నామని, తమ విజ్ఞప్తులను మన్నించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా దీనిపై హర్షం ప్రకటించారు.

నర్సంపేట మెడికల్ కాలేజీ భవనాన్ని పూర్తిచేయాలి

అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఏబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ కోరారు. మంగళవారం వరంగల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీఎస్ జిల్లా అధ్యక్షుడు బొట్ల నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమాలు పాటించకుండా జిల్లాలోని ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో మెడికల్ ఐఐటీ డీజీ టెక్నో పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు అదేవిధంగా జిల్లా ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నియమాలు పాటించకుండా పాఠ్యపుస్తకాలు మరియు స్కూల్ యూనిఫామ్, టైలు షూలు విక్రయిస్తున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని అనుకోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పార్థసారథి, అలవాల నరేష్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి నాయకులు

కరెంట్ షాక్ తో దుక్కిటెద్దు మృతి

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని కిషన్ రావుపల్లి గ్రామానికి చెందిన బియ్యని రామయ్య అనే రైతుకు చెందిన రూ.60 వేల విలువగల దుక్కిటెద్దు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందింది. మంగళవారం ఉదయం ఎద్దును మేతకోసం విడిచిపెట్టగా పొలాల్లో కంచె లేకుండా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తీగకు తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంటోంది.

ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పోస్ట్ రీ నోటిఫికేషన్ ఇవ్వాలి

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా పరిధిలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పోస్టుకు సంబంధించి పైరవీలతో డైరెక్టర్ స్థానాన్ని దక్కించుకున్న వ్యక్తికి అనుభవం లేకున్నా పోస్టు ఇవ్వడం వల్ల చట్ట ప్రకారం అప్లై చేసుకున్న అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బీఎస్పీ జిల్లా నాయకుడు ఒంటరి చక్రి ఆరోపించారు. ఈ విషయంపై పునరాలోచించి రీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతిపత్రం ఇచ్చారు.

నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న చలుమల్ల సాంబరెడ్డి మృత దేహాన్ని మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- రెండు రోజుల పాటు కొత్త పార్లమెంట్ సభ్యుల ప్రమాణం స్వీకారం
- 26న లోక్ సభ కొత్త స్పీకర్ ను ఎన్నుకునే అవకాశం

అక్షర దర్బార్, ఢిల్లీ : పార్లమెంటు సమావేశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. 18వ లోక్ సభ తొలి సమావేశాలు ఈనెల 24న లాంఛనంగా ప్రారంభంకానున్నాయి. జూన్ 24న కొత్త లోక సభ కొలువు తీరనుంది. ఎనిమిది రోజులపాటు ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు సమావేశాలు కొనసాగనున్నట్లు వెల్లడించాయి. ఇందులో భాగంగా జూన్ 26న లోక్‌సభ కొత్త స్పీకర్‌ను ఎన్నుకునే అవకాశం ఉంది. జూన్ 24, 25 తేదీల్లో కొత్త పార్లమెంట్ సభ్యులు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. జులై 22న పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు వర్గాల సమాచారం.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

బడికి వేళాయే..

- తెలంగాణలో రేపటి నుంచి స్కూళ్లు రీఓపెన్
- ఈనెల 6 నుంచి కొనసాగుతున్న బడిబాట
- ముస్తాబైన పాఠశాలలు
- పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధమైన విద్యార్థులు

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణలో పాఠశాలల పునఃప్రారంభానికి సమయం ఆసన్నమైంది. వేసవి సెలవులు నేటితో ముగియనుండగా జూన్ 12వ తేదీ (బుధవారం) నుంచి స్కూల్స్ రీ ఓపెన్ కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గతవారం నుంచి బడిబాట ప్రారంభమైంది. జూన్ 19వ తేదీ వరకు కొనసాగనున్న బడిబాటలో భాగంగా.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. సర్కార్ బడుల్లో చదివితే వచ్చే విద్యా, అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించనున్నారు. బడిబాట ప్రోగ్రాంలో భాగంగా జూన్ 12వ తేదీన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్కూళ్లను పున: ప్రారంభించనున్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉదయం 8 గంటలకే బస్సులెక్కి స్కూళ్లకు వెళ్లిపోతుంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు వెళ్లడం వల్ల సర్కారు బడులపై తల్లిదండ్రులకు చులకన భావం ఏర్పడుతుందని విద్యాశాఖ అధికారులు.. ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు వివరించారు. దీంతో.. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఉదయం 9 గంటలకే ప్రారంభించాలన్న ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. ఉన్నత పాఠశాలలు మాత్రం ఉదయం 9.30 గంటలకే తెరుచుకోనున్నాయి. వాటి పనివేళలను కూడా ఉదయం 9 గంటలకే మార్చాలని అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

19 వరకు బడిబాట..

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ప్రతి ఏటా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోంది. చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలలకు రప్పించడమే ప్రథమ ఎజెండాగా రూపొందిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6న ప్రారంభమైంది. ఈనెల 19 వరకు కొనసాగనుంది. కార్యక్రమంలో భాగంగా గ్రామగ్రామాన ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత వివరిస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠాశాలలకు తీసుకురావటమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టిన ఈ బడిబాట కార్యక్రమం సత్ఫలితాలిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

యునిఫాంలు, పాఠ్య పుస్తకాల పంపిణీ..

ఈనెల 12న బడులు పున ప్రారంభమవుతాయని, అదేరోజు విద్యార్థులకు ఒక యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను అందిస్తామని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలంతా విద్యార్థులకు యూనిఫారాలు, పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు. ప్రభుత్వ బడుల్లో చేరడంతో ఒనగూరే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరిస్తామని పేర్కొన్నారు. సర్కారు బడుల్లో చేరడంతో ఫీజులు మిగులుతాయని, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివిన వారికి ఇంజినీరింగ్ కోర్సుల్లో ఫీజు రాయితీ లభిస్తుందని ఆయన వెల్లడించారు.

కేసీఆర్ కు బిగ్ షాక్

- ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోళ్లపై వివాదం
- బీఆర్ఎస్ అధినేతకు నోటీసు
- 30న విచారణకు రావాలని ఆదేశం

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఊహించని షాక్ తగిలింది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు విషయంలో కేసీఆర్‌కు నోటీసులు అందాయి. జస్టిస్ నర్సింహారెడ్డి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఈనెల 30లోపు వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా ఇదే అంశంపై గతంలో నోటీసులు పంపగా ఎన్నికల దృష్ట్యా జులై 30 వరకు వివరణ ఇచ్చేందుకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరిన విషయం తెలిసిందే. తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. కాగా గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ కొనుగోలు విషయంలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించింది. అసెంబ్లీ సమావేశాల్లో విద్యుత్ కొనుగోళ్లపై శ్వేతపత్రాన్ని కాంగ్రెస్ విడుదల చేసింది. విద్యుత్ కొనుగోళ్లలో గత ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ఆరోపణలు చేశారు. దీనిపై విచారణకు ఒక స్పెషల్ జడ్జితో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. మంగళవారం నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రావుల మహిపాల్ రెడ్డి, అమీన్ పేట మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు, చిలుపూరి యాకయ్య, వీఆర్ఏఈ రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్, జానీ భాష, యాకుపాషా, గరికపాటి కోటేశ్వరరావు, వెంకట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

అక్షర దర్బార్, నర్సంపేట : రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కోసం, రైతులల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగు రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు, రైతులు వ్యవసాయ రంగంతో పాటు అనుబంధంగా చేపలు పాడి పశువుల పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన అలవాట్లను విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొంటారని, రైతులు సమస్యలను వారి దృష్టికి పరిష్కరించుకోవాలన్నారు.

విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ..

నర్సంపేట మండల కేంద్రంలోని పలు విత్తనాలు విక్రయించే డీలర్ షాపులను, ఆగ్రో సెంటర్లను కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాళ్ తో కలిసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, ఆర్డీవో కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

విత్తన దుకాణంలో రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నర్సంపేట మండలంలోని రామవరం, నర్సంపేట ఎంపీపీఎస్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రూ. 24 కోట్ల వ్యయంతో సుమారు 556 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టడం జరిగిందని, వాటిని పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, సెక్టోవల్ ఆఫీసర్ సుధీర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో పాల్గొన్నారు